www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 24 సెప్టెంబర్ 2023



స్విమ్స్‌కు రూ.10 లక్షల విరాళం

విరాళం అందిస్తున్న దాత

తిరుపతి సిటి : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రికి తెనాలి పట్టణానికి చెందిన బిట్ యూనివర్శిటీ, (అమరావతి) నందు బి.బి.ఏ సెకండియర్ చదువుతున్న శ్రీరాం వెంకటలక్ష్మి సరయు పది లక్షల రూపాయల విరాళాన్ని స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయంలో చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ దేవరకొండ గోపికి అందజేశారు. పేద ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలకు గాను ఈ విరాళాన్ని ఇచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మేనేజర్ సురేష్, అసిస్టెంట్ డైరెక్టర్ సతీష్, సూపరింటెండెంట్ నాగప్రసూన పాల్గొన్నారు.

- జంటలు జంటలుగా స్కేటింగ్
- పుట్టినరోజు కేకులతో వీరవిహారం
- వర్సిటీలో బయట వ్యక్తుల బైక్‌రేస్
- పట్టించుకోని ఎస్వీయూ ఉన్నతాధికారులు

ఆడిటోరియంపై...తేలియాడుతూ...!

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వాచ్ మెన్ నిర్లక్ష్యం పూర్తి స్థాయిలో బట్టబయలు అవుతుంది. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారుల తీరూ అలానే ఉంది. బయటి వ్యక్తులు వచ్చి వర్సిటీలో ప్రాచీన కట్టడమైన శ్రీనివాస ఆడిటోరియం మీద అమ్మాయిలు, అబ్బాయిలు జంటలుగా వచ్చి స్కేటింగ్ లాగా తిరుగుతూ ఉంటే వాచ్మెన్ ఎవరూ పట్టించుకోకపోవడం దారుణమని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఇక్కడ ఏదైనా ప్రమాదం జరిగితే వర్సిటీ విద్యార్థులకు చెడ్డ పేరు వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే బయట వ్యక్తులు యూనివర్సిటీలో ప్రవేశించి గంజాయి, హుక్కా, బైక్ రైడింగ్‌లు వంటివి చేస్తూ వర్సిటీకి చెడ్డ పేరు తెస్తున్నారని, పుట్టినరోజులను కేక్‌లతో ఆడిటోరియంపైకి ఎక్కి పెద్దపెద్ద కేకలు వేస్తూ జరుపుకుంటున్నారని సమాచారం.

గత నాలుగైదు సంవత్సరాలుగా దాదాపుగా 40 మంది వాచ్ మెన్లు ఉద్యోగ విరమణ చేశారు. గతంలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో 150 మంది వాచ్ మెన్‌లను తీసుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన వెంటనే ఔట్సోర్సింగ్ సిస్టంను రద్దు చేయడం ద్వారా వాచ్ మెన్ లు నిలిచిపోయారు. కొంత మంది వాచ్ మెన్ సిబ్బంది రిటైర్డ్ అయినా ఉన్న సిబ్బంది అయినా కనీసం విధులను సక్రమంగా నెరవేరుస్తున్నారా అంటే లేదని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. వాచ్ మెన్‌ల ఇంచార్జీ ఎక్కడ ఉంటాడో ఎవరికీ తెలియదని, అసలు ఉన్నతాధికారులకూ ఎపుడూ ఆయన రిపోర్ట్ చేయడని అపవాదు ఉంది. ఇప్పటికే వర్సిటీలో గత రెండు, మూడు నెలల నుంచి చిరుత సంచరిస్తుందని విద్యార్థులు, పరిశోధకులు, సిబ్బంది భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్సిటీ ఉన్నతాధికారుల సైతం రాత్రి సమయాల్లో విద్యార్థులు, పరిశోధకులు, సిబ్బంది బయట సంచరించవద్దు అని హెచ్చరిస్తూనే ఉన్నారు. అయితే ఉదయం, సాయంత్రం సమయంలో విశ్వవిద్యాలయంలో బయట వ్యక్తులు వచ్చి బైక్ రైడింగులు, బైక్ రేసింగ్ లు, కార్ డ్రైవింగ్ లు, బైక్ డ్రైవింగ్ లు జరుగుతున్నాయని విద్యార్థులు, పరిశోధకులు అక్కడ వాకింగ్ చేసే వర్సిటీ సిబ్బంది ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో బైక్ డ్రైవింగ్ నేర్పిస్తూ, బయటి యువత బైక్ రైజింగ్ లతో ఇద్దరు ఆచార్యులకు ప్రమాదం జరిగింది. అంతేకాకుండా వర్సిటీలో నిరంతరం మూడో కన్నులాగా పర్యవేక్షించే సీసీ కెమెరాలు సైతం దొంగలించడం వివాదాస్పదంగా విడ్డూరంగా ఉంది. ఇప్పటికే పలుమార్లు విద్యార్థి సంఘాల నేతలు ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆడిటోరియం పై ఎక్కి ఏదైనా జరగరాని జరిగితే వర్సిటీకి చెడ్డ పేరు వస్తుందని, విద్యార్థుల్లో తల్లిదండ్రులు విద్యార్థులపై నమ్మకాన్ని కోల్పోతారని వాపోయారు. ఇప్పటికైనా వర్సిటీలో అధికంగా వాచ్ మెన్‌లను నియమించి భద్రతను కట్టుదిట్టం చేసి విద్యార్థులకు, పరిశోధకులకు, వర్సిటీ సిబ్బందికి భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి

స్త్రీ విద్య తోనే సమాజాభివృద్ధి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

స్త్రీ విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని వక్తలు ఉద్ఘాటించారు. సెప్టెంబర్ 28న సర్దార్ భగత్ సింగ్ 116 వ జయంతి సందర్భంగా వారం రోజులు పాటు వివిధ విద్యాసంస్థల్లో సామాజిక అంశాల పై సెమినార్ లను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా గేట్ డిగ్రీ కళాశాల నందు విద్య ప్రాముఖ్యత- మహిళా సమస్యలు - అంశం పై గేట్ డిగ్రీ కళాశాల లో సెమినార్ నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు రవి అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ లో శ్రీ పద్మవతి జూనియర్ కళాశాల అధ్యాపకురాలు భారతి, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి, ఎస్ ఎఫ్ ఐ కార్యదర్శి మాధవ్ లు ముఖ్య అతిధులు గా హాజరై ప్రసంగించారు. ఒక కుటుంబంలో మహిళ విద్యాభ్యాసం చేస్తే ఆ మహిళతో పాటు ఆ కుటుంబం మొత్తానికి లబ్ది చేకూరుతుందని తెలిపారు. సమాజంలో కేవలం మాటలలో మాత్రమే స్త్రీలను గొప్ప గా కీర్తిస్తున్నారని, కానీ వాస్తవంగా సమాజం లో ప్రతి క్షణం మహిళలపై దాడులు, అత్యాచారాలు, వివక్షత రోజు రోజుకు భయంకరంగా పెరుగుతున్నాయన్నారు. వీటన్నింటిని ధైర్య, సాహసాలకు చిరునామాగా భావించే భగత్ సింగ్ స్పూర్తితో ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకొని, సమాజంలోని రుగ్మతలు పైన, సమాన హక్కులకై అమ్మాయిలే ముందడుగు వేయాలని వారు పిలుపునిచ్చారు. సమాజం లో కుటుంబం నుంచే ఎలాంటి వివక్షత లేకుండా అబ్బాయిలతో సమానంగా పెంచితే మహిళలపై గౌరవం పెరుగుతుందని, సమానంగా చూసే సోదరభావం పెంపొందించేలా చైతన్యవంతం గా ఆలోచనలు పెంచుకోవాలని కోరారు.. కేంద్రం తీసుకొస్తున్న నూతన విద్యా విధానం ద్వారా అమ్మాయిల చదువులను మరింత దూరం చేసే కుట్ర జరుగుతుందని, ఎన్ ఈ పి కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ను స్మరించుకొని వివక్ష లేని సమాజం కోసం, ఆకలి, పేదరికం లేని స్వాతంత్రం కోసం అందరికీ విద్యా, ఉపాధి, వైద్యం కోసం ఎస్ ఎఫ్ ఐ సాగించే పోరాటాలలో పాలుపంచుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జయంతి, ఎస్ ఎఫ్ ఐ ఉపాధ్యక్షులు అక్బర్, అశోక్, జెవివి నాయకులు హేమంత్ పాల్గొన్నారు.

స్కూలు ఆవరణలో తక్కువ ఎత్తులో..

తగిలితే పెను ప్రమాదం..!

విద్యార్థుల చేతికి అందేలా కరెంట్ తీగలు

ఓ ప్రైవేట్ పాఠశాల ప్రాంగణంలో నిర్వాకం

ప్రజాశక్తి - గూడూరు రూరల్

గూడూరు పట్టణంలోని తూర్పు వీధి సమీపంలో ఉన్న సంయుక్త నగర్ లో ఏర్పాటు అయిన ఓ ప్రైవేటు పాఠశాల వద్ద విద్యుత్ వైరు వేలాడుతోంది. సమీపంలోనే విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారు. అటు పక్కనే ప్లేగ్రౌండ్ ఉండటంతో అక్కడే చిన్నపిల్లలు ఆడుకునే పరిస్థితి ఉంది. విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు సమాచారం ఇచ్చిన నిమ్మకు నీరెత్తినట్టుగా ఉన్నారు. అంతేకాకుండా విద్యుత్ సరఫరా లేదని సిబ్బందికి పలుమార్లు సమాచారం అందించినా వారు స్పందించలేదు. చిన్నపాటి గాలి వీచినా, వర్షం వచ్చినా ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం తప్పదు. విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించిన స్పందించిన దాఖలాలు చాలా తక్కువ. ఇదిగో వస్తున్నాం.. చేస్తున్నాం అంటూ కాలయాపన చేయడం వారికి అలవాటుగా మారింది. ఇకనైనా విద్యుత్ అధికారులు స్పందించి ఏ ప్రమాదం జరగకుండా చూడాల్సి ఉంది.

పట్టాలెక్కిన వందేభారత్ రైళ్లు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కాచిగూడ-యశ్వంత్‌పూర్, విజయవాడ-చెన్నై మధ్య వందే భారత్ రైళ్లు ప్రవేశపెట్టారు. కాచిగూడ-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ బుధవారం మినహా ఆరు రోజుల పాటు సర్వీసులు అందించనుంది. మెయింటనెన్స్ పనుల కోసం బుధవారం నిలిపివేయనున్నారు. ఇక విజయవాడ-చెన్నై(20677) వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మంగళవారం మినహా మిగతా రోజుల్లో ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. ఇది ఉదయం 5.30 గంటలకు చెన్నై నుంచి బయల్దేరి మధ్యాహ్నం 12.10 గంటలకు విజయవాడకు చేరుకుంటుంది. ఇక మధ్యాహ్నం మూడు గంటలకు విజయవాడలో బయలుదేరి రాత్రి 10 గంటలకు చెన్నై చేరుకుంటుంది. తెనాలి, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో ఈ ట్రైన్ ఆగుతుంది. తిరుమల వెళ్లాలనుకునే భక్తులకు ఈ ట్రైన్ ఉపయోగపడనుంది. రేణిగుంటలో దిగి అక్కడ నుంచి బస్సులో సలువుగా తిరుమలకు చేరుకోవచ్చు. కేవలం 6 గంటల 40 నిమిషాల్లోనే ఈ ట్రైన్ విజయవాడ నుంచి చెన్నై వెళుతుంది. ఈ రైల్లో ఛార్జీల విషయానికొస్తే.. విజయవాడ నుంచి రేణిగుంటకు ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ టికెట్ ధర రూ.2110 ఉండగా.. చైర్ క్లాస్ టికెట్ ధర రూ.1175గా ఉంది.

సామాజిక న్యాయంపై మహాపోరు : కేవీపీఎస్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

సామాజిక న్యాయం కోసం కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి తలపెడుతున్న మహాపోరులో ప్రజలు స్వచ్ఛందంగా పాలు పంచుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణాచలం పిలుపునిచ్చారు. ఈ నెల 29న కేవీపీఎస్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ లో తలపెట్టనున్న మహా ధర్నా కార్యమాన్ని జయప్రదం చేయాలంటూ స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శనివారం కరపత్రాలను, గోడపత్రికలను ఆవిష్కరించారు. ముఖ్య అతిధిగా హాజరైన అరుణాచలం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు పూర్తయినా నిమ్న కులాల వారు అర్థ స్వాతంత్ర జీవితాలే గడుపుతున్నారని వాపోయారు. ఎస్సీ, ఎస్టీల ఎదుగుదలకు కేటాయిస్తున్న సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పడుతున్నాయని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీల అత్యాచార నిరోధక చట్టాన్ని నీరుగార్చే 41 సిఆర్పిసిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సులు అమలు చేయాలని సూచించారు. మిగులు భూములు పేదలకు పంచాలన్నారు. డప్పు, చర్మ కారుల పెన్షన్ రూ.5 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కాటికాపరులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వందవాసి నాగరాజు, కేవీపీఎస్ గౌరవాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య, జిల్లా అధ్యక్షుడు మునిరామయ్య, శీను, సెల్వరాజు, రెడ్డిపల్లి సురేష్, గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

10, 11 తేదీల్లో కలెక్టరేట్ల వద్ద...

విఓఎల ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్ర వ్యాప్తంగా వివోఏల సమస్యలపై అక్టోబర్ 10, 11 కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి పిలుపునిచ్చారు. శనివారం తిరుపతి సిఐటియు కార్యాలయంలో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల విఓఏ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విఓఏల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు చేయకుండా వారందరినీ ఇంటికి పంపించే సర్క్యులర్ 64 తీసుకువచ్చి మూడు సంవత్సరాలు కాలపరిమితి పెట్టడం దుర్మార్గమన్నారు. అన్ని రకాల ప్రభుత్వ పనులు చేస్తూ గొడ్డు చాకిరి చేస్తున్న వీరి సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అన్ని రకాల భారాల మీద భారాల మోపుతూ ఇబ్బందులు గురి చేస్తుంటే ఇప్పుడు వేతనాలు పెంచకుండా పని భారం పెంచడం ఏమిటని ప్రశ్నించారు. పప్పు, ఉప్పు, కారంపొడి, గింజలు, కోడిపిల్ల లు, పసుపు పొడి అమ్మాలని టార్గెట్లు పెట్టడం సిగ్గుచేటన్నారు. విఓఏలను రాజకీయ వేధింపులతో వేధించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, మూడు సంవత్సరాల కాలపరిమితి రద్దు చేయాలని, సంఘాల మెర్జింగ్ ఆపాలని తదితర ప్రధానమైన డిమాండ్ల పరిష్కారం కోసం అక్టోబర్ 10- 11 జరిగే ధర్నాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చిత్తూరు జిల్లా విఓఏల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు, విఓఏల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, నాగరాజు, తిరుపతి జిల్లా నాయకులు లక్ష్మి, వేణు, అన్నమయ్య జిల్లా నాయకులు పరంజ్యోతి, కష్ణమ్మ, రాణి, రెడ్డప్ప, లతోపాటు వీవోఏలు పాల్గొన్నారు.

చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల విఓఏల సదస్సులో మాట్లాడుతున్న వాడ గంగరాజు

జంతువులతో క్రూరంగా ప్రవర్తిస్తే చర్యలు : కలెక్టర్

తిరుపతి టౌన్ : జంతువుల పట్ల క్రూరంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. జంతు హింసా నివారణా సంఘం తిరుపతి జిల్లా మొదటి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం జరిగింది. ఒక్కో మైనర్ పంచాయతీకి 100 నుంచి మేజర్ పంచాయతీకి 500 రూపాయల వరకు జంతు సంక్షేమ విరాళాలు సమర్పించాలని కోరారు. అనిమల్ హాస్టల్‌కు స్థలం కేటాయింపు పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, అడిషనల్ ఎస్పీ కులశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి రాజశేఖర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య పాల్గొన్నారు

సామూహిక సెలవుకు అనుమతి ఇవ్వండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తమ న్యాయపరమైన హక్కుల సాధన కోసం ఈ నెల 25న విజయవాడలో నిర్వహించనున్న సత్యాగ్రహ దీక్షలో పాల్గొనేందుకు సామూహిక సెలవు కావాలంటూ ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు శనివారం ఎంఈవో భువనేశ్వరికి వినతి పత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా తాము పనిచేస్తున్నా రెగ్యులర్ చేయలేదంటూ వాపోయారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్టు పద్దతిలోకి మార్చి, రెగ్యులర్ చెయ్యాలన్న ప్రతిపాదన పక్కన పెట్టేశారని ఆవేదన వ్యక్తపరిచారు. పీఆర్సీ ప్రకారం సమగ్ర శిక్ష, కె.జి.బి.వి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికి ఎంటీఎస్, డీఎ, హెచ్ఆర్ఏ అమలు చేసి వేతనాలు పెంచాలని కోరారు. పార్ట్ టైం ఉద్యోగులను ఫుల్ టైం పరిధిలోకి తీసుకొచ్చి ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.ప్రతి నెల 5 తేదీ లోపు జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ కష్టతరమవుతోందని వాపోయారు. చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలనీ, రిటైర్మెంట్ వయస్సును 62కు పెంచాలనీ, రూ10 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాధవయ్య, ప్రదీప్ కుమార్, మునిమోహన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన సజ్జన్ జిందాల్

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

శ్రీసిటీలోని క్రియా యూనివర్శిటీ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు, జె ఎస్ డబ్ల్యు గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, భారతీయ స్టీల్ టైకూన్ సజ్జన్ జిందాల్ శనివారం శ్రీసిటీని సందర్శించారు. క్రియా యూనివర్సిటీ ఆవరణలో కొత్తగా నిర్మించిన జెఎస్ డబ్ల్యు అకడమిక్ బ్లాక్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయనకు యూనివర్సిటీ ఛాన్సలర్ ఎన్.వఘుల్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నిర్మలరావు, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు.నూతన భవనం ప్రారంభోత్సవం అనంతరం ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో వాఘుల్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఏర్పాటు , దీనికి మద్దతుగా జిందాల్ కీలక పాత్ర గురించి వివరించారు. క్రియా పురోగతికి, సంస్థను కొత్త శిఖరాలకు చేర్చడానికి తమ నిరంతర సహకారాన్ని కొనసాగిస్తామంటూ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి అద్భుతమైన భవనాన్ని నిర్మించేందుకు విరాళమిచ్చినందుకు సజ్జన్ జిందాల్ , సంగీతా జిందాల్‌కు క్రియా వీసీ ప్రొఫెసర్ నిర్మలరావు కతజ్ఞతలు తెలిపారు.



వర్కుషాపులో మాట్లాడుతున్న మంత్రి ఆర్‌కె రోజా

మెగా మల్టీ స్కిల్ వర్క్ షాప్ ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి కలెక్టరేట్ లో సెట్విన్,, డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మల్టీ స్కిల్ వర్క్ షాప్ ను రాష్ట్ర యువజన, క్రీడా శాఖ మంత్రి ఆర్కె రోజా, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ప్రవీణ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్స్ చైర్మన్ డాక్టర్ వై ప్రవీణ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్కె రోజా మాట్లాడుతూ సెట్విన్ ద్వారా ఉచితంగా నిర్వహించే స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నందు శిక్షణ పొంది ఉపాధి అవకాశాల్ని మెరుగుపరుచుకోవాలని అన్నారు మహిళలు అన్ని రంగాలలో ముందుకి వస్తున్నారని ఈ శిబిరంలో కూడా మహిళలు ఎక్కువగా ఉండడాన్ని గమనించి వారిని అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ యువతల్లోని సజనాత్మక శక్తిని బయటకి తీసేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, దీనిని ఉపయోగించుకుని యువత వారి వత్తి నైపుణ్యాలు పెంచుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని శిక్షణ, నైపుణ్య అభివద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. దీనిని నిర్వహిస్తున్న సెట్విన్ డాక్టర్ మురళీకష్ణను అభినందించారు. ప్రవీణ్ మాట్లాడుతూ సెట్విన్ వత్తి నైపుణ్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, వాటిలో తనని భాగస్వామ్యం చేయడం ఒక భాగ్యమని, ఇటువంటి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ మేనేజర్ మోహన్ కుమార్, హెద్ది మీడియా వర్క్స్ హేమంత్, త్రివర్ణ ఆర్ట్స్ ఆర్కె చరణ్ వీరికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో జెస్సీ గ్రేస్, పర్షియన్, పలు కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అరుదైన మూలకాలపై విస్తృత పరిశోధనలు సాగాలి

క్యాంపస్ : అరుదైన మూలకాలపై యూనివర్సిటీ స్థాయిలో విస్తత పరిశోధనలు సాగాలని చెన్నై లోని సెయింట్ పీటర్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్. గుణశేఖరన్ పేర్కొన్నారు. అరుదైన మూలకాలు అంశంపై శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి వర్క్ షాప్ సెనేట్ హాల్లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గుణశేఖరన్ కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేనె, పాలు, నెయ్యి వంటి ఆహార పదార్థాల్లో నాణ్యతను పరిశీలించడానికి ఉపయోగపడే విధానం అందుబాటులో ఉందన్నారు. ఆహార పదార్థాలను గుర్తించడం అవసరమని అన్నారు. లేకపోతే ప్రజలు అనారోగ్యం పాలవుతారని తెలిపారు. చెన్నైలోని ఇచ్ఛియాన్ కంటెంట్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ అధినేత డాక్టర్ జనని మాట్లాడుతూ.. మనుషులకు వచ్చే థైరాయిడ్ ను నివారించడానికి అవసరమైన మూలకాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అయితే, వాటిని వినియోగంలోకి తీసుకు రావాల్సిన బాధ్యత ఈ తరం శాస్త్రవేత్తలపై ఉందని గుర్తు చేశారు. ఎస్వీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఓ.ఎండి. హుస్సేన్ మాట్లాడుతూ.. మూలకాలపై చేపట్టే పరిశోధనలకు స్పెక్ట్రోస్కోపిక్ టెక్నిక్స్ ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించారు. వర్సిటీ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ విజయ భాస్కర్ రావు మాట్లాడుతూ.. రైతాంగానికి ఉపయోగపడే పరిశోధనలు చేపట్టాలని కోరారు. ఈ సదస్సుకు సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ కె.తులసిరామకష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. వర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ ఎస్ వీ జే లక్ష్మణ్ 90 వ జయంతి సందర్భంగా వారికి ఆయనకు ఘన నివాళి అర్పించారు. మాజీ రెక్టార్ ప్రొఫెసర్ సీకే జయశంకర్, రేర్ ఎర్త్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఎంఎల్ పీ రెడ్డి, వర్క్ షాప్ కన్వీనర్ ప్రొఫెసర్ బి. దేవప్రసాద్ రాజు పాల్గొన్నారు.

బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవం

ప్రజాదృష్టి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాదీ 9 రోజులు పాటు శ్రీవారికి వివిధ పల్లకిసేవలు ద్వారా తిరుమల మాఢవీధుల్లో రకరకాల రూపాల్లో వేంకటేశ్వరస్వామిని ఊరేగించడం ఆనవాయితీ. ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలకు మంచి ఆదరణ ఉంది. టిటిడి ఆద్వర్యంలో కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రత్యేక ఆలంకరణలు, కార్యక్రమాలు, సుందరీకరణలు, హోర్డింగ్‌లు, ప్లెక్సీలు, తోరణాలు, లైటింగ్స్, ఉద్యానవనాలను అందంగా తీర్చిదిద్దడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ప్రతి ఏడాది లాగే ఈ నెల 18వ తేది నుంచి 26వ తేది వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను టిటిడి ఘనంగా నిర్వహిస్తోంది. అందులో బాగంగా ఈ నెల 17న అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంబించారు. 18వ తేది సోమవారం ప్రభుత్వం తరపున సాంప్రదాయబద్ధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బేడీఆంజనేయ స్వామి సన్నిది నుంచి సంప్రదాయ పద్దతిలో శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రతి రోజు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు తిరుమల శ్రీవారు వివిద రకాల వాహనసేవల్లో తిరుమల ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనది, ప్రసిద్ధిగాంచినది గరుడసేవ. గరుడసేవను తిలకించేందుకు ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు విచ్చేస్తారు. గరుడసేవ రోజు తిరుమల మరింత పకడ్బందీగా భద్రత ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీసు సిబ్బందిని పిలిపించి, వేలాది మందితో భక్తులకు రక్షణ కల్పిస్తారు. ఆర్‌టిసి ఆధ్వర్యంలో ఈ ఏడాది సుమారు 456 బస్సుల ద్వారా భక్తులకు తిరుమల-తిరుపతి మధ్య రవాణా సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేశారు. అనేక రకాల అన్ని విబాగాలకు చెందిన అధికారులతో సమన్వయం చేసుకుంటూ టిటిడి అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టారు. అయినా భక్తుల్లో ఆదరణ అంతంత మాత్రంగానే ఉంది. సాదారణ రోజుల్లో రోజుకు 70వేల నుంచి లక్ష మంది భక్తులకు శ్రీవారిని దర్శించుకుంటారు. అలాంటిది బ్రహ్మోత్సవాల రోజుల్లో కూడా అదేస్థాయిలో భక్తులు వస్తున్నారు. ముఖ్యంగా అత్యంత ఆదరణ కల్గిన గరుడసేవ రోజు తిరుమలకు 5లక్షలకు పైగా జనం హాజరవుతారని అధికారులు అందుకు తగ్గట్టుకు ఏర్పాట్లు చేసినట్లు ప్రకటించారు. కానీ ఈ నెల 22వ తేది జరిగిన తిరుమల శ్రీవారి గరుడసేవకు కేవలం లక్షన్నర మంది భక్తులు మాత్రమే హాజరయ్యారు. టిటిడి నుంచి అనేక సౌకర్యాలు కల్పించినప్పటికి ప్రజల నుంచి ఆదరణ అంతంత మాత్రమే ఉంది. ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు ఒకటి సెప్టెంబరులో ప్రస్తుతం జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలు, రెండోవది (అధికమాసం సందర్బంగా) అక్టోబరులో నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. కనుక రెండో బ్రహ్మోత్సవానికి భక్తుల తాకిడికి అధికంగా ఉంటుందని టిటిడి అధికారులు ప్రకటించడం గమనార్హం.

ఆకట్టుకుంటున్న కళారూపాలు

చెంగాలమ్మ ఆలయంలో ఘనంగా చండీయాగం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము నందు శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య కుటుంబ సమేతముగా చెంగాలమ్మ అమ్మవారికి చండియాగం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత వైభవముగా జరిగినది. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యులు ముప్పాళ్ల చంద్ర శేఖర్ రెడ్డి, వంకా దినేష్ కుమార్, కర్లపూడి సురేష్ బాబు, ఓలేటి బాల సత్యనారాయణ, మన్నెముద్దు పద్మజ, నాయుడుకుప్పం నాగమణి, పెనుబెటి మారెమ్మ, వైసీపీ నేతలు జెట్టి వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వేదవ్యాస డిగ్రీ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ సేవలు

పుత్తూరు టౌన్ : పట్టణంలోని వేదవ్యాస డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా 500 మీటర్ల పరుగు పందెం నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో పరిశుభ్రత నిర్వహించి, ముళ్లచెట్లను తొలగించారు. ప్రిన్సిపల్ అనీల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ దేశభక్తి, ప్రజాసేవలో పాల్గొనాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యుగంధర్, వ్యాయామ అధ్యాపకులు శ్రీరాములు, అధ్యాపకులు మణికంఠ, అజిత్, మదన్, మధు, నవీన పాల్గొన్నారు.

తాత్కాలిక షెడ్లు తొలగింపు

పుత్తూరు టౌన్ : పట్టణ పురపాలక పరిధిలో అనధికారికంగా ఆక్రమించుకుని తాత్కాలికంగా వేసిన షెడ్లను కమిషనర్, పోలీసులు సంయుక్తంగా జేసీబీల సాయంతో తొలగించారు. తిరుపతి రోడ్డులోని దినసరి కూరగాయల మార్కెట్‌లో వాణిజ్య సముదాయాల ముందు అనధికారికంగా ఆక్రమించుకుని నిర్మించుకున్న తాత్కాలిక షెడ్లను కమిషనర్ కెఎల్ఎన్‌రెడ్డి పలుమార్లు నోటీసులు ఇచ్చి హెచ్చరించారు. శనివారం కమిషనర్ స్వయంగా రంగంలోకి దిగి జేసీబీ సాయంతో షెడ్లను తొలగించారు. నోటీసులను ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.

ర్యాగింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు

పుత్తూరు టౌన్ : విద్యాలయాల్లో ర్యాగింగ్‌కు పాల్పడిని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని,మంచిని గ్రహించి, చెడును విడనాడాలని సివిల్ జడ్జి రాఘవేంద్ర అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ నిరోధక చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి శనివారం జరిగింది. సీనియర్లు, జూనియర్లు స్నేహపూరిత వాతావరణంలో చదువు కొనసాగించాలని జడ్జి తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ కోటేశ్వరయ్య, టినరసింహులు, వాణీశ్రీ పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్దలో రుచికరమైన భోజనం పెట్టాలి

బిఎన్ కండ్రిగ : ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకంలో రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు పెట్టాలని, వంట నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే పనుల నుంచి తొలగిస్తామని రెండవ మండల విద్యాశాఖ అధికారి మునిసుబ్రహ్మణ్యం తెలిపారు. ఆయన శనివారం మండలంలోని చల్లమాంబాపురం గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి విద్యార్థులతో కలిసి భోంచేశారు.

రికవరీకి ఆదేశం : పీడీ

తిరుపతి రూరల్ : సామాజిక తనిఖీలో భాగంగా తుది నివేదిక ప్రకటిస్తూ 15,372 రూపాయలను ఉపాధి హామీ పథకం పీడీ శ్రీనివాస ప్రసాద్ ఆదేశించారు. తిరుపతి రూరల్ మండల కార్యాలయంలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక ఏర్పాటయ్యింది. 2022-23లో జరిగిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్, పిఆర్ఆర్‌డబ్ల్యుఎస్, హౌసింగ్ మొదలగు డిపార్టుమెంట్లలో జరిగిన పనులకు ఎస్ఆర్‌పి ఆవులయ్య, డిఆర్‌పిల ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ జరిగింది. ఈ కార్యక్రమంలో రఘరాయనాయుడు పద్మజ, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్యోదయం కన్నా ముందే సంక్షేమ పథకాలు : సర్పంచి

రేణిగుంట : రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సూర్యోదయం కన్నా ముందే అందుతున్నాయని విప్పమానుపట్టెడ గ్రామ సర్పంచి లక్ష్మీపతిరెడ్డి అన్నారు. శనివారం గ్రామ పంచాయతీలో ఆయన మాట్లాడుతూ పశు పోషణకు సంబంధించిన టిఎంఆర్ 5 టన్నులను 60 శాతం సబ్సిడీతో గ్రామ ప్రజలకు అందజేశామన్నారు. అధిక పాల దిగుబడి ద్వారా గ్రామ ప్రజల యొక్క తలసరి ఆదాయం పెరుగుతుందన్నారు. రాబోవు ఎన్నికలలో రాష్ట్ర సీఎం గా వైయస్ జగన్మోహన్ రెడ్డిని, శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులుగా బియ్యపు మధుసూదన్ రెడ్డిని 2019లో వచ్చిన మెజారిటీ కన్నా రెండింతలు అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని తెలిపారు.

జీపీఎస్ మాకొద్దు : ఫ్యాప్టో

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో తిరుపతి ఆర్డిఓ కార్యాలయం ముందు పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని శుక్రవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. శనివారం పాత తాలూకా కేంద్రాలలో భాగంగా తిరుపతి ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. తిరుపతి జిల్లా ఫ్యాప్టో నాయకులు ముత్యాల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ను రద్దు చేస్తూ జిపిఎస్ అమలు చేయడాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, జిపిఎస్ విధానం సిపిఎస్ విధానం ఒకేలాగా ఉంటాయని జిపిఎస్ విధానంతో ప్రభుత్వం తన బాధ్యతలనుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు జిపిఎస్ ను అంగీకరించరని ఓ పి ఎస్ మాత్రమే అంగీకరిస్తామని తెలియజేశారు ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ వెంకట ముని మాట్లాడుతూ ఓపీఎస్ పునరుద్ధరణకు భవిష్యత్తులో ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని ప్రభుత్వం స్పందించి ఓపిఎస్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఫ్యాప్టో మహిళా నాయకురాలు దేవరాల నిర్మల మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ నెరవేర్చాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు దండు రామచంద్రయ్య, బండి మధుసూదనారెడ్డి, సురేంద్ర, మనోహర్, లక్ష్మి ,హిమాచలం తదితరులు పాల్గొన్నారు

యూటీయఫ్ స్వర్ణోత్సవాలను జయప్రదం చేద్దాం

సంఘాలలో మేటి సంఘంగా ఉంటూ, ఉపాధ్యాయ సంక్షేమంలో ఘనాపాటిగా వెలుగొందుతూ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో నిరంతర కషి చేస్తున్న యూటీఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్ నాయుడు పిలుపునిచ్చారు. శనివారం తిరుపతి యుటిఎఫ్ కార్యాలయంలో అక్టోబర్ ఒకటవ తేదీన జరుగునున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల వేడుకలకు సంబంధించిన పోస్టర్లను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ నాయుడు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 49 సంవత్సరాలు పూర్తయి, 50వ సంవత్సరంలోకి అడిగిడిన సందర్భంగా ఈ సంవత్సరాన్ని స్వర్ణోత్సవ సంవత్సరంగా పరిగణిస్తూ, స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలను అక్టోబర్ నెల ఒకటవ తేదీన విజయవాడలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో 15వేల మంది యుటిఎఫ్ కార్యకర్తలతో నిర్వహిస్తున్నామని తెలిపారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవరాల నిర్మల మాట్లాడుతూ యూటీఎఫ్ ప్రచార యాత్రను చేపట్టిందని ఈ సందర్భంగా హిందూపురం నుండి విజయవాడ వరకు బైక్ జాతా జరుగుతోందని, 24వ తేదీ ఆదివారం ఈ బైక్ జాతా తిరుపతి జిల్లాలో ప్రవేశించి నేంద్రగుంట - చంద్రగిరి - తిరుపతి - శ్రీకాళహస్తి - నాయుడుపేట మీదుగా నెల్లూరు జిల్లాకు తరలి వెళ్తుందని, ఈ ప్రచార బైక్ జాతాలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దండు రామచంద్రయ్య, డివిజనల్ కన్వీనర్ బండి మధుసూదన్ రెడ్డి, నాయకులు జనార్దన రెడ్డి, అవనిగడ్డ పద్మజ, మురళి, అల్లాబక్షు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో వంటకాల పోటీలు

పిచ్చాటూరు : చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చు అని ఆత్మ, డిప్యూటీ ప్రాజెక్ట్ డైరక్టర్ రత్నప్రసాద్ అన్నారు. పిచ్చాటూరు మండలం తులసికష్ణాపురం గ్రామ సచివాలయంలో శనివారం అంతర్జాతీయ చిరుధాన్యాలు సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో చిరుధాన్యాల వినియోగం, ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు చిరుదాన్యాలతో అల్పాహారం విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ చిరు ధాన్యాలతో చేసిన వంటకాలను ప్రతి ఒక్కరూ వారి ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ప్రోటీన్లు, ఖనిజ లవణాలు, విటమిన్స్, పీచు పదార్థం అందడం ద్వారా ఆరోగ్యంగా ఉండడానికి వీలవుతుందని తెలిపారు. చిరు ధాన్యాల పంటలను తక్కువ నీటితో, తక్కువ ఎరువులతో క్రిమి సంహారకాలు అవసరం లేకుండా సాగు చేయవచ్చని తెలిపారు. సమన్వయకర్త డా.ఎ.బి.శ్రీలత మాట్లాడుతూ మహిళల్లో రక్తహీనత, కాల్షియం లోపం తదితర అనారోగ్య సమస్యలను చిరుధాన్యాలను తీసుకోవడం ద్వారా తగ్గించుకోవచ్చని తెలిపారు. తిరుపతి రాస్-కషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మహిళా రైతులకు చిరుధాన్యాలతో వివిధ వంటకాలు పై వంటల పోటి నిర్వహించారు. వంటల పోటీల్లో 30 మంది మహిళా రైతులు రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలతో వివిధ రకాల వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. తులసి కష్ణా పురం గ్రామ సర్పంచ్ బి.శ్యామల, ఎంపిటిసి కె.రాఘవమ్మ ఆత్మడిప్యూటీ ప్రాజెక్ట్ డైరక్టర్, రత్నప్రసాద్ రాస్-కషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసులు, గ్రామ కమ్యూనిటీ హెల్త్ వర్కర్ నలినాక్షి మహిళా రైతులు తయారుచేసిన వంటకాలను పరీక్షించి 5 మందిని విజేతలుగా ఎంపిక చేసి వారికి బహుమతి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.శ్యామల, ఎంపిటిసి కె రాఘవమ్మ డా.శ్రీలత, వ్యవసాయ శాఖ సహాయకులు ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ నమూనాపై శిక్షణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

భూలక్ష్మి ప్రకృతి వ్యవసాయ (జీవవైవిధ్య) కూరగాయల నమూనాలపై రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల పంటలకు కలుగుతున్న నష్టాలు, నివారణకు మిశ్రమ కూరగాయల నమూనా పరిష్కారం చూపుతుందని, మిశ్రమ పంటల ద్వారానే చీడపీడల నివారణ వీలవుతుందని ప్రకతి వ్యవసాయ పరిశోధకులు డాక్టర్ కె. గంగాధరం సూచించారు. ఈ నమూనా ప్రయోగము ప్రతి రైతు 10 - 20 సెంట్లులో చేపట్టి ప్రకతి వ్యవసాయంపై పూర్తి పట్టు సాధించవచ్చని తెలిపారు. విత్తనం నాటడం నుంచి కోత వరకు అన్ని రకాల కూరగాయలు సాగు పద్ధతులు తెలిపారు. తిరుపతిలోని భూలక్ష్మి కార్యాలయంలో ప్రతినెల 11వ తేదీ నుండి 22వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.

వైసిపి ఓటమే జనసేన లక్ష్యం : నాగబాబు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

వైసిపి విముక్త ఆంధ్రప్రదేశే జనసేన లక్ష్యమని, ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు పవన్ కళ్యాణ్ ఓ మార్గమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు అన్నారు. తిరుపతి రూరల్ పరిధిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో శనివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ క్యాడర్ తో నాగబాబు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు శ్రమించాలని నాగబాబు సూచించారు. మరోసారి అధికార పగ్గాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో

చేపడితే ప్రజల ఆస్తి పత్రాలను వారికి ఇచ్చి పక్క రాష్ట్రాలకు పారిపోవలసిన పరిస్థితులు ఏర్పడతాయన్నారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే పార్టీ జనసేన పార్టీ అన్నారు. జనసేన పార్టీ కోసం క్రియాశీలకంగా పనిచేసే ఏ కార్యకర్తను విస్మరించబోమని, అధికారం చేపట్టిన వెంటనే సముచిత ప్రాధాన్యం ఇస్తామన్నారు. క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరూ పది తటస్థ ఓట్లను వేయించే బాధ్యత తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్, తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి, శ్రీకాళహస్తి ఇంచార్జ్ వినుత, లావణ్య కుమార్, హేమ కుమార్, మహేష్ స్వామి నాథన్ , జీడీ నెల్లూరు ఇంచార్జ్ పొన్న యుగందర్, రాందాస్ చౌదరి పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో కళారూపాలు భళా..!

ప్రజాశక్తి - తిరుమల

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం ఉదయం హనుమంత వాహనసేవలో టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళా బందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. ఆంధ్ర, తమిళనాడు, కేరళ ప్రాంతాలకు చెందిన 10 కళాబందాలలో 275 మంది కళాకారులు ప్రదర్శనలిచ్చారు.

కేరళ రాష్ట్రం పాలక్కాడ్‌కు చెందిన చెన్నమేళం (కేరళ డ్రమ్స్) బందంలో 25 మంది కళాకారులు ఉన్నారు. వీరు డ్రమ్స్, తాళాలు లయబద్ధంగా వాయిస్తూ అందుకు అనుగుణంగా అడుగులు వేస్తూ నత్యం చేశారు. అదేవిధంగా 25 మంది మహిళలు కేరళ సాంప్రదాయ వస్త్రధారణ తో తిరువాతరకలై నత్యం చేస్తూ భక్తులను విశేషంగా ఆకర్షించారు.

తమిళనాడు రాష్ట్రం చెన్నైకి చెందిన శ్రీ భరత కళా అకాడమికి 30 మంది యువతులు శ్రీ కష్ణవైభవం నత్యం ప్రదర్శించారు. రాజమండ్రికి చెందిన శ్రీ లక్ష్మీ గణేశ భజన మండలికి చెందిన 25 మంది యువతుల జానపద నత్యం, తిరుమల శేష భజన మండలికి చెందిన 25 మంది కళాకారులు నవ దుర్గల వేషధారణలో దేవిస్తోత్రానికి అనుగుణంగా నత్యం ప్రదర్శించారు. అనంతపురానికి చెందిన 15 మంది అన్నమయ్య కీర్తనలకు భరతనాట్యం ప్రదర్శించారు.

గోవింద సేవా మండలి అన్న ప్రసాదాలు వితరణ

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గోవింద సేవా మండలి సభ్యులు అలిపిరి వద్ద భక్తులకు అన్న. ప్రసాదాలను వితరణ చేశారు. అదేవిధంగా భక్తులకు తిరునామం దిద్దారు. గత 11 సంవత్సరాలుగా తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో గోవింద సేవ మండల సభ్యులు ప్రతిరోజూ అలిపిరి గోసాల వద్ద తిరుమలకు వచ్చే భక్తులకు అన్న ప్రసాదాల వితరణ చేస్తున్నారు.

ఆంధ్రాబ్యాంకు రిటైర్డ్ ఉద్యోగులు సైతం

అలిపిరి నుంచి తిరుమలకు నడిచివెళ్ళే భక్తులకు ఆంధ్రాబ్యాంకు రిటైర్డ్ ఉద్యోగులు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రా బ్యాంకు ప్రారంభించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ బ్యాంకులో పదవీ విరమణ పొంది తిరుపతి పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు తిరుమలకు అలిపిరి నుంచి కాలిబాట మార్గంలో వెళ్లే భక్తులకు పులిహోర దద్దోజనం తో కూడిన ఆహారాన్ని ప్రత్యేక బాక్సుల్లో వేసి, మినరల్ వాటర్ బాటిల్ తో పాటు బ్యాగుల్లో వేసి భక్తులకు అందజేశారు. నడింపల్లి కష్ణ, మునుగోటి కష్ణ మూర్తి, మునిరత్నం నాయుడు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో...

తిరుమల శనివారాల సందర్భంగా శనివారం సరోజినీ దేవి రోడ్ లోని శ్రీ భక్తాంజనేయ సీతారామ దేవస్థానం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు ట్రేక్కింగ్ రమణ, బాలు ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవెత్త ఆర్ ఆర్ శ్రీనివాస్ మిత్రబందం సహకారంతో తిరుమల వెళ్ళు భక్తులకు అన్నదానం చేయడం సంతృప్తినిచ్చిందని మునిసిపల్ కార్పొరేషన్ రెవిన్యూ అధికారి కే. యల్. వర్మ తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులు కావలెను

ప్రజాశక్తి - పుత్తూరు,టౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ,తమిళం సబ్జెక్టులు, బోధించుటకు అతిథి అధ్యాపకులు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పూర్తిగా తాత్కాలిక పాతిపాదికన ఈ అధ్యాపకులను నియమిస్తారు. కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులకు అర్హత కంప్యూటర్ సైన్స్, ఎంసీఏ ఎంటెక్ లతోపాటు, యుజిసి నెట్, ఏపీ సెట్, పీహెచ్డీ డిగ్రీలను అర్హతగా పరిగణిస్తారన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈనెల 25వ తేదీ సోమవారం కళాశాలలో ఇంటర్వ్యూకి హాజరు కావాల్సిందిగా తెలిపారు. ఇతర వివరాలకు 8142538870 నంబర్ కు సంప్రదించాలన్నారు.

పుత్తూరు పురపాలక సంఘము

టెండరు నోటీసు నెం. 17/ఇ1/2023-24

మునిసిపల్ కార్యాలయము, పుత్తూరు, తేది:23-09-2023

పుత్తూరు పురపాలక సంఘము

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు నెం.17/ఇ1/2023-24

పుత్తూరు పురపాలక సంఘము నందు పురపాలక సంఘ సాధారణ నిధులు నుండి 2 పనులకు గాను (నిట్ నెం. 63/2023-24 & 64/2023-24) రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి ఇ - ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు పనులకు సంబంధించిన పూర్తి వివరములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవలెను.

http://tender.apeprocurement.gov.in

కమిషనరు
పుత్తూరు పురపాలక సంఘం



అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పరిధిలో జరుగుతున్న మేజర్ అభివృద్ధి పనులకు సత్వరమే నిధులు మంజూరయ్యేలా చొరవచూపాలంటూ రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వేలవన్ కు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు విన్నవించారు. వేలవన్ శనివారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. ముందుగా ఆయనకు సాంప్రదాయ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి వద్ద వేద పండితులు ఆశీర్వచనాలు పలికారు. తదనంతరం వేలవన్ కు ఆలయం పరిధిలో జరుగుతున్న మేజర్ అభివద్ధి పనుల గురించి అంజూరు శ్రీనివాసులు వివరించారు. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న 6 కిలో మీటర్ల గిరి ప్రదక్షిణ రోడ్డు, నాలుగు మాడ వీధుల్లో విద్యుద్దీకరణ పనులు, దుర్గమ్మ కొండపై ప్లాట్ఫామ్ ఏర్పాట్ల పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి పాల్గొన్నారు.



మహిళా రిజర్వేషన్లు పొలిటికల్ బూచినే

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

కేంద్ర ప్రభుత్వం 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు స్వాగతిస్తున్నామని, కానీ 2024 నుండి అమలు చేసి ఉంటే బాగుండేదని, 2029 నుండి అమలు చేస్తాననడం బిజెపి ప్రభుత్వం పొలిటికల్ బూచినేనని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ వ్యాఖ్యానించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చింతామోహన్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు ప్రకటించకపోవడం దారుణమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు ఇస్తామన్నారు. టిటిడిలో దాదాపు 10 వేల మంది శాశ్వత ఉద్యోగులు ఉన్నారని 33 శాతం రిజర్వేషన్ ప్రకారం మహిళా ఉద్యోగుల శాతాన్ని పెంచేలా రిక్రూట్మెంట్ చేయాలని టిటిడి ధర్మకర్తల మండలిని కోరారు. అలానే సుప్రీంకోర్టులో, దేశ అత్యున్నత పరిపాలన అధికారులైన ఐఎఎస్ లలో కూడా 33 శాతం రిజర్వేషన్లు పాటిస్తూ తగిన రిక్రూట్మెంట్లు చేయాలని డిమాండ్ చేశారు.

నెల్లూరు అపోలోలో గుండెకు ఆధునిక చికిత్స

ప్రజాశక్తి -తిరుచానూరు

నెల్లూరు అపోలో ఆసుపత్రిలో గుండెకు సంబంధించిన వ్యాధులు ఉంటే ఆధునిక పద్ధతిలో చికిత్సలు అందిస్తున్నట్లు ప్రముఖ గుండె వ్యాధి వైద్య నిపుణులు విజ్ఞాచారణ్ తెలిపారు. శనివారం తిరుపతి తిరుచానూరు రోడ్ లోని లక్ష్మీపురం సర్కిల్ వద్ద అపోలో క్లినిక్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతినెల నాలుగవ శనివారం ప్రముఖ గుండె వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని చెప్పారు .గుండె వ్యాధి ఉన్నవారు అపోలో క్లినిక్ లో సంప్రదిస్తే వారికి అన్ని పరీక్షలు చేసి ఆపరేషన్ చేయాల్సింది వస్తే నెల్లూరు అపోలో హాస్పిటల్ అత్యాధునిక పరికరాలతో వైద్య సేవలు అందిస్తామన్నారు

చేతి వృత్తులతోనే మహిళల ఆర్థిక స్వావలంబన

రామచంద్రపురం : చేతివత్తుల తోనే మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని రూరల్ యాక్షన్ ఫర్ సోషల్ సర్వీస్ సంస్థ కార్యదర్శి చిట్టిబాబు అన్నారు. శనివారం మండలంలోని సి రామాపురం ఏఏ డబ్ల్యూ గ్రామంలో రాష్ట్ర కొబ్బరి బోర్డు సౌజన్యంతో సంస్థ ఆధ్వర్యంలో చేతివత్తులపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొబ్బరి పీచుతో డోర్ మ్యాట్లు తయారీపై 20 మంది మహిళలకు రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.. మహిళల ఆర్థిక అభివద్ధికి ఇలాంటి శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని ఫ్యాకల్టీ పద్మావతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు వేణి, సత్యవతి, సరస్వతి, ఇంద్రజ, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

కక్షతోనే బాబు అరెస్టు

బాలాయపల్లి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని స్కిల్ డెవలప్మెంట్ లో అక్రమాలు జరిగాయని కక్షపూరితంగా అరెస్టు చేశారని వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకష్ణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న పార్టీ కార్యాలయంలో రిలే నిరాహార దీక్ష రాయి సత్యం నాయుడు, రాయి మస్తాన్ నాయుడు కొనసాగింది.

రేణిగుంటలో... బాబు ఆరోగ్యంగా, ధైర్యంగా ఉండాలని పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు. వెదళ్లచెరువు గ్రామంలో టిడిపి లీగల్‌సెల్ నాయకులు ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తరాలను రాసి పోస్టుబాక్స్‌లో వేశారు. ఈ కార్యక్రమంలో మేకల రమేష్, వెంకటాద్రి యాదవ్, బ్రహ్మయ్య ఆచారి పాల్గొన్నారు.

బాలాయపల్లి లో..

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : PILER
H.M.O.P. NO. 11 / 2023

N. Bhavya @ V. Bhavya .... Petitioner
Vs
V. Yugandharachari .....Respondent

NOTICE TO RESPONDENT

V. YUGANDHARACHARI,
S/o. KRISHNAMACHARI, R/at SANDU VEEDHI, BHAKARAPETA VILLAGE, POST, CHINNA GOTTIGALLU MANDAL, TIRUPATI DISTRICT.

విడాకులు నిమిత్తముగాను, పిటీషనరు మీపై పిటిషన్ / దావా వేసియున్నారు. మీ యొక్క హాజరు నిమిత్తము పై తెలిపిన కోర్టువారు తేది. 12/10/2023 వాయిదా వేసియున్నారు. సదరు తేదీన ఉదయం 10.30 గం॥లకు నేరుగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. అలా లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది : 12/10/2023

ఇట్లు,
భవనాశి చెంచుకుమార్,
పిటిషనర్ తరపున న్యాయవాది, తిరుపతి.
సెల్ : 9440046165